# దేవుడ్నే కరుణించాలి

## శ్రీరంగం

ఓ అందాల బొందు పుస్తకం. అది తెరవగానే కుమారి రమ అని అచ్చుగుద్దినట్టు అక్షరాలు. ఆ పేజీ కూడా తిప్పితే బంగారం రంగులో కాగితాలు. అందులో మొదటి కాగితం మీద పదినెంబర్లు ఉన్నాయి. అవి పెన్నుతో రాసిన నెంబర్లు. ఒక్కో నెంబర్ని— కాగితం చిరుగుతుందన్న బలంతో కొట్టి వేసి ఉన్నాయి. చివరకు మిగిలింది వొకేవొక నెంబరు. అది పదోనెంబరు. టేబిలు ముందుకూర్చుని తదేకంగా చూస్తూంది రమ ఆ కాగితాన్ని అందులోని అంకెలనూ.

రమ కళ్ళు పద్మాలలా ఉంటాయి. అందమైన ముఖానికి అమరిన అందమైన పెద్ద కనులు. కళ్ళు పెద్దవి చేసుకోకుండానే విశాలంగా అనిపిస్తాయి ఆ నేత్రాలు. ఆ కన్నులేగాని యింకా విచ్చుకుంటేనో.

టేబిలుమీద ఉన్న బాల్ పాయింట్ పెన్ అందుకుంది పద్మ. పది అనే అంకెను కొట్టివేసింది. పోయిన సారిలా కాదు ఈసారి అతిసున్నితంగా కొట్టివేసింది.

మునిపటిలాగా ఈసారి ఆమె ముఖంలో కసిలేదు బాధలేదు. జీవితం యింతే అన్న వొడంబడిక తెచ్చిన బలం వుంది.

అమ్మా! రమా! తండ్రి ఆప్యాయమైన పిలుపు.

తనకి తెలుసు— ఆ పిలుపు ఎందుకో?

మనుషులను ఆశ్రయించి విసిగిపోయిన తండ్రి— అందరికీ ఆదర్శప్రాయమైన తెలుగు మాస్టారు— తన బోధనా విధానాన్ని ఆశ్రయించి మీకు సాటిలేరు అని కీర్తికాంతను వరించిన కాంతయ్య తనకి, కాని అందరికీ కాంతయ్య మేష్టారు— దేవుడికి నివేదించి, హారతి తీసుకొమ్మని పిలిచేకేక.

తను హారతి తీసుకుంటూన్నప్పుడు దేవుడు ఆశీర్వదిస్తాడోలేదో తెలియదుకాని మనసారా తండ్రి మాత్రం కదలిపోతాడు. అతని కళ్ళలో క్రొత్త మెరుపు చూడగలుగుతుంది.

భారం అని నలిగిపోయే ఈ కాలంలో తండ్రిని ఆ మాత్రం ఈ పూజ వోదార్చిందంటే అదేచాలు.

అందుకే తండ్రి 'అమ్మా'! అంటే "నాన్నా!" అంటూ పరుగెత్తుతుంది తను.

హారతి మహాశివుడి ముందు ప్రజ్వలిస్తూంది. అందులోని ఎరుపే— అతని త్రినేత్రం అయినట్టు— భవిష్యత్తులో అదే మహాజ్వాల అయి ఈ సంఘానికి పట్టిన దుర్గతి, తన తండ్రి మనస్సులాంటి వారికి పట్టిన ముసుర్ని భేధించేటట్టు ఊహించుకుని, నమ్రతతో కళ్ళకు అద్దుకుంది.

అభిషేకం చేసిన నీళ్ళను తండ్రి చేతిలో వొంపేడు. కళ్ళకు అద్దుకుని సేవించింది.

ప్రసాదాన్ని— వొక చెంచాడు పంచదార— తన చేతిలో వేసి— మహా శివుడి మీదనించి కళ్ళు మళ్ళించి— తన ముఖాన్ని చూసేడు.

భావరహితమైన ముఖంతో— దాన్ని నోటిలో వేసుకుంది.

తము దేవుడికి అర్పించే ప్రసాదాన్ని చూసినపుడల్లా, తనకు అనిపించేది యిది ఆ పరమేశ్వరుడు ఉండేందుకు అనువైన స్థలం అని, యిక్కడ పంచభక్ష్య పరమాన్నాలూ, నానా విధఫలాలూ ఉండవు.

అతికష్టం మీద వొక స్పూనుడు పంచదార, గంగే ఈ యింటిని ఆశ్రయించినట్టు నీళ్ళూ సమృద్ధిగా ఉంటాయి.

అందేకేనేమో తమంటే ఆ సదాశివుడికి అంత ప్రియం, తమ యింట్లో ఈ ప్రాంగణంలో తమతో సమంగా కలిసిపోయినట్టు, తమలో ఒకడు అయినట్టూ భావన కలుగుతూంటుంది రమకు.

తండ్రి ముఖంలోకి సూటిగా చూడలేకపోయింది రమ. అక్కడ చూసినా అతని కన్నులలో ప్రతి బింబించేది ఆ లింగాకారుడే.

అందుకే తలవొంచుకుని ప్రసాదాన్ని నోటిలో వేసుకుంది.

"కూర్చో!" అన్నాడు కాంతయ్య.

తండ్రి పక్కన కూర్చుంది రమ.

దేవుడ్నీ— తన్నూ మార్చి మార్చి చూస్తున్నాడనీ— వొంచిన తల ఎత్తకపోయినా తనకు తెలుసు.

కూతురంటే ప్రాణం కాంతయ్యకు. అతని తల్లిని ఎంతలా ఆరాధించేవాడో తెలియదుకాని తన్ను మాత్రం— ఆ పిలుపుతో సమాధిలోని తల్లి కూడా కదిలిపోయేంత ఆప్యాయతని రంగరించి పిలిచేవాడు.

"వయస్సు అయిపోతూందమ్మా!" అన్నాడు.

> ఇది వరకు నాన్నా...ఆడపిల్లకు పెళ్ళి అంటే శోభ, పచ్చదనం అనే కాని యిప్పుడో. అసలు పెళ్ళి అంటూ దానికి అంత ముఖ్యత ఎందుకు యిస్తారు. మీరు యిలా ఎందుకు నలిగిపోతారు." అది జీవిత ధ్యేయం కాదు—

ఈ ఉపోద్ఘాతం దేనికో తనకు తెలుసు. సమస్యవచ్చినా, బాధవచ్చినా, సంతోషం కలిగినా— అతను ఆది దైవం ముందుకూర్చొని స్తోత్రంలా వినిపించేవాడు.

మరి ఎక్కడా లేని దేవుడు ఆ లింగాకారంలో అక్కడే ఉన్నట్టూ, అతని కొలువులో చెబితే, తమకి పంచుకోవచ్చన్న విశ్వాసం.

మునిగిపోయే మనిషి, గడ్డిపోచను పట్టుకుంటాడు అది రక్షిస్తుందేమో అన్న ఆశతో.

జీవిత నౌకలో పయనిస్తూ— అది గమ్యాన్ని తీసుకుపోనని మొరాయిస్తూంటే— అది ఆగిన స్థలాన్నే గమ్యం చేయమని అర్థించే బలహీనతకు చేరుకున్నాడు. తన తండ్రిని ఎన్నడో అర్థంచేసుకుంది రమ.

తను వినలేదేమో అని తిరిగి "నా గమ్యం చేరుకొనేలోగా, నీ గమ్యానికి నిన్ను చేర్చాలమ్మా!" అన్నాడు.

"యిప్పుడే ఏం తొందర."

తొందర యిప్పుడు కాదమ్మా. ఎప్పటినించో ఉంది. నేను తొందర పడ్డట్టు కాలం తొందర పడలేదమ్మా. అది చాలా స్తబ్దుగా ఉండి పోయింది."

"శివాజ్ఞ కాలేదని ధయిర్యంగా ఉండాలి నాన్నా!" అంది.

శివుడి ఆజ్ఞ కాదేమో అని భయంగా ఉందమ్మా. లేకపోతే దేవుణ్ణి నేను వొక్కవరం అడిగేనమ్మా. అదీ కాదంటాడా!"

తండ్రి తను నమ్ముకున్న దేవుడిని అనుమానిస్తున్నాడు. ఆ ఆధారమే లేకపోతే. అతని వోదార్పు ఎక్కడ నించి వినిపిస్తుంది. ఏది అండగా నిలుస్తుంది.

అతన్ని ఈ సంభాషణ మీదనించి మళ్ళించాలి.

"నాకేం, వయస్సుమించిపోలేదు లే." అంటూ లేవబోయింది.

"నీకు కాదమ్మా నాకు వయస్సు మించిపోతూంది. రోజురోజుకీ పరిస్థితి దిగజారిపోతూంది తప్పితే ఎక్కడా మెరుగుకావటంలేదు.

ఆ సంగతి తనకూ తెలుసు. దిగజారిపోతూంది. నాన్నతెలుగు పండితుడు అయి తప్ప వాక్యాన్ని వాడేరు. పరిస్థితి చేయి దాటిపోతూంది." అంటే సబబేమో అని మనస్సులో అనుకుని "నాన్నా!" ఎన్నో రోజులనించి మనస్సులో సంఘర్షణ... ఇక బయట పెట్టాలి.

"కాలం మారుతూంది. ఆలోచనలు మారుతూన్నాయి. అయినా ఆడపిల్లను యింకా గుండెలమీద కుంపటి అనుకుంటారేంటి నాన్నా. కాలానుగుణంగా కొడుకుకో స్థానం కూతురుకోస్థానం యిచ్చే రోజులు పోయేయి. సమానత్వం చోటుచేసుకున్న రోజులువచ్చేయి.

యిది వరకు నాన్నా ఆడపిల్లకు పెళ్ళి అంటే శోభ, పచ్చదనం అనే కాని యిప్పుడో. అసలు పెళ్ళి అంటూ దానికి అంత ముఖ్యత ఎందుకు యిస్తారు. మీరు యిలా ఎందుకు నలిగిపోతారు." అది జీవిత ధ్యేయంకాదు— అని ఏ రోజు మీరు తెలుసుకుంటారు.

మీరు దానికి అంత ప్రాముఖ్యత యిచ్చేరు కాబట్టే అది అంత అరుదు— అవుతూంది. పెళ్ళి అనే దాన్ని అతి సామాన్యంగా అంటీ అంటినట్టు చూసే దృష్టి అలవరచుకుంటే— ఈ మనస్తాపాలు ఉండవు. సాంఘిక పరంగా



తీసుకుంటే. పురుషునికి ఆడదాని అవసరం తప్పనిసరి. వేదాంత పరంగా తీసుకుంటే— ఆడదాన్ని పుట్టించాలి అన్న భావం వచ్చేదానికి మొదలే, ఆ సృష్టి కర్త జతః ఏర్పరచి ఉండాలి. ఈ రెండిటికీ సమన్వయం కాలం. ఆ సమయం రావాలి అప్పటిదాకా వేచి ఉండాలి.

కాంతయ్య మాట్లాడలేదు. తను ఎక్కడ బాధపడుతున్నాననో తన్ను వోదార్చేందుకు మొదలుపెట్టేరు. తన మనస్సులో బాధలేదు అని తెలుసుకోగానే— అతని మనస్సు తేలిక పడ్డట్టు "శివార్పణం" అంటూ లేచా డు.

కొడుకులేని లోటు తను పూర్తి చేయాలి.

ఈ క్షణాల్ని అయితే వోదార్చింది. కాని మర్నాడో! తిరిగి అతనికి అదే వ్యధ.

ఆడపిల్లని వొదిలించుకోవడం డబ్బుతో ముడిపడిన రోజులు ఆ డబ్బు తండ్రి దగ్గరలేదు. అతను సంపాదించే అవకాశాలు కూడా లేవు. అని తను ఎప్పుడో అర్థం చేసుకుంది. అయినా— అందరూ, జీవిత భాగస్వాములను డబ్బుతో ముడిపెట్టేవారే ఉంటారా. యిందులో కొందరు— కనీసం వొక్కడు. ధనప్రలోభానికి పైకి ఎదిగి ఉండడా అనుకుంది.

నిన్నపదాసారి పెళ్ళిచూపులతో మగవాళ్ళమీద ఆ నమ్మకం కూడా పోయింది.

ఆంధ్రభూమి
సచిత్రవారపత్రిక

జన్మదిన సంచిక
ప్రత్యేక ఆకర్షణలు

*

సరికొత్త గెటప్‌లో ఆంధ్రభూమి

'ఇంటింటా ఆంధ్రభూమి సీరియల్ నవలా పుస్తక పథకం'

* కథలపోటీ ఫలితాలు
* గవర్నర్ కుముద్‌బెన్ జోషీతో ఆంధ్రభూమి ప్రత్యేక **ఇంటర్వ్యూ**
* జన్మదిన సంచిక కోసం ప్రత్యేకంగా మల్లిక్ 'ఎయిడ్స్'
* చిట్టడవిలో చిదానందం — ఉత్తమ్ కార్టూన్ కథ
* వజ్రంగాడి సలహా — పండరినాథ్ కార్టూన్ కథ
* కంప్యూటర్ హోమ్ — ఇంటింటా కంప్యూటర్‌లు
* బంగారునీడ — కలువకొలను సదానంద కార్టూన్ కథ
* ఓ కొత్తిమీర కథ — జయబాబు కార్టూన్ కథ
* పుట్టినరోజు పండగ — పాలకూర సీతాలత

*

సరికొత్త సీరియల్ వివరాలు, కార్టూన్‌లు, జోకులు ఒకటేమిటి
పేజీ పేజీలోనూ ప్రత్యేకతే!

ఎక్కువ పేజీలు
వెల 4 రూ. మాత్రమే

ఈ సంచిక మిస్సయితే రు. 25 విలువచేసే నవల పోగొట్టుకున్నట్టే! వెంటనే మీ ఏజెంటుతో చెప్పిరిజర్వ్ చేసుకోండి

నిన్న పెళ్ళికొడుకు రెండో పెళ్ళివాడు.

తల నిగనిగ లాడుతూన్నా అది రంగేమో అనిపించింది. ముగ్గురు పిల్లల తండ్రి. భార్యా వియోగము, లేకపోతే, యింకే యిబ్బందో అయిదేళ్ళు బ్రహ్మచారి జీవితాన్ని భార్య చనిపోయింతర్వాత గడిపేడు. యిప్పుడు పెళ్ళి చేసుకుందాం అనిపించింది. దానికి కారణం డబ్బు దగ్గర బేరం ఆడుతూన్నప్పుడు తెలిసింది. అతనికి కొన్ని అప్పులు ఉన్నాయట. కట్నపరంగా వచ్చిన డబ్బుతో ఆ అప్పుల్ని తీర్చుకుందాం అనుకుంటున్నాడు అని.

పదిహేను వేల నించి ఆరంభం అయిన పాట పదివేల దగ్గర ఆగిపోయింది.

తను తూగలేనన్నాడు తండ్రి. అయిదుకు మించి శక్తిలేదన్నాడు. అయితే మీ అమ్మాయిని మీదగ్గరే ఉంచుకోండి అని వెళ్ళి పోయేరు.

లోగడ తొమ్మిది సార్లు యిలానే అయింది.

అంత డబ్బు కావాలి అనుకునేవారు పెండ్లి చూపులు అంటూ ఈ ఏర్పాటంతా ఎందుకు? మాకు యింత డబ్బుకావాలి. మీరు యివ్వగలరా అంటూ అడిగేయొచ్చుగా ఈ తతంగం అంతా లేకుండా.

డబ్బు వొద్దు, కట్నం వొద్దు అంటూ మొదలయ్యే మాటలు, పిల్లని చూసిం తర్వాత లాంఛనాలు అంటూ చేంతాడు లిస్టుతో మొదలవుతుంది డబ్బు గుంజటం.

తనకు బాగా తెలుసు తండ్రి పెళ్ళి చేయలేడు అని.

దాన్ని గురించి యింత మథన ఎందుకు?

జీవితంలో— తమ యిద్దరి మధ్యా— సన్నిహితత్వం కోపించి సరిగ్గా రెండేళ్ళు అయింది.

ఏరోజు అయితే— తండ్రికి పెళ్ళి చేద్దాం అంటూ ఉద్దేశ్యం కలిగిందో ఆరోజునించి మొదలయింది యిద్దరి మధ్యా దూరం. "నాన్నా! వొకరికొకరు ఆప్యాయత ప్రదర్శించుకుని రెండేళ్ళు అయింది! వొకచిన్న జీవిత కాలంలో— ఆశా నిరాశలతో— రెండేళ్ళు— పోగొట్టుకున్నాం.

నీ కళ్ళముందు నేను చిలిపిగా ఉంటూ, నీ మనస్సుకు ఊరట కలిగిస్తూ ఒకరికొకరు బలాన్ని అందించుకుంటూ ఉండేదానికన్నా ఈ ఆశా నిరాశల మధ్య— ఊయల ఊగడం మధురమైందా?

రమ మనస్సులో వొక కొత్త కోరిక తలఎత్తింది.

"నాన్నా! ఈరోజునించే ఇక పెళ్ళి మాట తలపెట్టకు అది అయినప్పుడే కానీ ని మంచితనాన్ని దేవుడు యిప్పుడు కాకాపోయినా రేపైనా గుర్తించి తీరుతాడు..."

ఈ మాటలు అంటూంటే కాంతయ్య మనస్సులో ఇన్ని రోజులూ అనుమానంగానే ఉంది. కాని యిప్పుడో నిర్ధారణ అయిపోయింది నీ పెళ్ళి చేయలేనని. కళ్ళునీళ్ళు వర్షించలేదు. కాని మనస్సు రోదించింది.

అదే సమయానికి రమ మనస్సు "ఈ మాటలు అంటూంది మీ మనస్సు ఊరట కల్గించడానికే నాన్నా. ఈ మధ్య సృష్టికర్త తన సృష్టిలో తప్పులు చేస్తున్నాడు. ఆ తప్పులలో మనం వొక తప్పునాన్నా" అనుకుని యిక నించి ఈ యింటిలో వెనుకటివైభవం విలసిల్లాలి. మన ముఖాల్లో క్రొత్త కళలు చోటుచేసుకోవాలి. గతాన్ని వొక్కసారి గుర్తుచేసుకో ఆ రోజులు ఎక్కడ పోయేయి.

"పోలేదమ్మా! తిరిగి తీసుకువద్దాం!" అన్నాడు.

"నాన్నా! నీకు ఈరోజు తలంటి పోస్తాన్కురా" అంది.

"యిప్పుడే కదమ్మా! స్నానం చేసింది" అన్నాడు.



## కాలక్షేపం

మా ఆవిడ కోసం పేకాట తాగుడు, సిగిరెట్లు అన్నీ మానివేశానోయ్ అన్నాడు గోపాల్.

"ఇంకేం.. మీ ఆవిడ చాలా సంతోషించి ఉంటుంది" మెచ్చుకోలుగా అన్నాడు నగేష్.

"లేదు నాతో దెబ్బలాట పెట్టుకోవడానికి కారణాలేమీ దొరకటం లేదట మళ్ళీ అవన్నీ మొదలుపెట్టమంటోంది బదులిచ్చాడు గోపాల్.

—జోకర్ (హైదరాబాద్)

కాని నా చేతులతో నీకు తలంటిపోసి రెండేళ్ళు అయింది.

"అవునమ్మా! అన్నాడు కాంతయ్య గతాన్ని వొక్కసారి జ్ఞప్తికి తెచ్చుకుంటూ.

పొత్తుపంచతో ఉన్న కాంతయ్య కొల్లాయిగోడ్డమీదకు మారేడు. తండ్రి వొంటికి నూనె రాసి స్నానం వేయించింది రమ. ట్రంకుపెట్టె తీసి అందులోంచి బట్టల్ని కెలుకుతూంటే— అట్టడుగున కనపడ్డాయి — పది రూపాయలనోట్లూ, అయిదు రూపాయనోట్లూ, రూపాయిలనోట్లూ. యివన్నీ తండ్రి తన పెళ్ళి గురించి కూడబెడుతున్నాడు. ఎన్ని పదులయితే ఈ కాలంలో వొక పెళ్ళి కావాలి.

అతని కున్న మంచివాటిలో వొక చొక్కానీ, పంచనూ బనీనూ తీసి యిచ్చింది.

"అమ్మా! నువ్వు కూడా స్నానం చేసిరామళ్ళీ. నేను బజారుకెళ్ళి నీకు కొత్త చీర తెస్తాను." అన్నాడు బట్టల్ని వేసుకుని.

యిప్పుడు చీర ఎందుకు నాన్నా!

నిన్ను యిన్నాళ్ళూ, అందరి మధ్యకూ పంపించాలనీ వాళ్ళకళ్ళకు నదరుగా ఉండాలనీ వాళ్ళ కళ్ళకు నచ్చిన చీరల్నే తెచ్చానమ్మా ఈ రోజు నాకు నచ్చిన చీర, నాకు నీవు అందంగా కనిపించే చీర తేవాలనే ఉందమ్మా! అంటూ ట్రంకులోంచి కొన్ని పది రూపాయల కాగితాలను జేబులో వేసుకుని బయలుదేరేడు.

రమ స్నానం చేస్తూంది తల మీదనించి.

తండ్రిలో మార్పు ఎన్ని రోజులకు చూసింది తను. తల్లిపోయి పదేళ్ళయినా ఏనాడూ తల్లి లోటు రానీయలేదు తనకి. అంత పురాతన భావాలు కలవాడు అయినా, తనతో ఎప్పుడూ క్రొత్త తరపు కొత్త ఆలోచనలకు ప్రతీకగానే కనపడ్డాడు తన తండ్రి.

ఆడ పిల్లకుచదువు ఎందుకు? అనే వాళ్ళకు— ఆడపిల్ల మొకళ్ళకంటే నాకు మాత్రం అది ఆ మొగ పిల్లవాడిలాగే కనిపించేవాడు అంటూ సమాధానం యిచ్చేవాడు.

"నీకూతురుకి? యింత స్వాతంత్రం యిచ్చే సేవు. అది కాలుజారితే— అనే పాత ఛాందస భావుకులకు "అది ఏం చేసేసినా నాకు, నాకు సమంజసమే— తన్ను సమర్ధించేడు. తన మీద అంత నమ్మకం ఉంచుకున్నాడు.

అలాంటి తండ్రిని— ఈ సంఘం గుండెలమీద కుంపటి కూతురు అని బ్రెయిన్ వాష్ చేసింది.

రెండు సంవత్సరాలు.

తన్నో నిప్పుగానే చూసేడు. శరీరాన్నీ, మనస్సునూ దహించి వేసుకున్నాడు.

మూసలో పడ్డ అతను బయటికి వచ్చేడు. ఎంతకాలం వొకసారి తన సామర్ధ్యాన్ని నిరూపించుకున్న— ఈ పెద్దలు తిరిగి నిరూపించుకుంటారన్న నమ్మకం తనకుంది.

మళ్ళీ అదే గాడి.

అవే సంబంధాల గురించి వెతకడం. త్రోసి పుచ్చేరన్న బాధ పడడం తిరిగి అన్వేషణ. దీనికి అంతంలేదు.

స్నానం చేసి తలార పెట్టుకుంటూన్న సమయానికి తండ్రి వచ్చేడు. అతనికి ఎలాంటి చీరలు యిష్టమో తనకు తెలుసు. అతను అనుకున్నట్టుగానే పట్టుచీర. నిండుగా హుందాగా ఉండే పట్టుచీర.

దాన్ని ధరించి, కళ్ళకు కాటుక పెట్టుకుని బయటికి వచ్చింది. ఎర్రగా అప్పుడే విచ్చుకున్న గులాబీ, తండ్రి చేతినించి అందుకుంది. తలలో తురుముకుంది.

కన్నులారా చూసేడు తండ్రి.

వంగి పాదాభివందనం చేసింది.

"శ్రీఘ..." మాటలుపూర్తికాలేదు. అతని మనస్సు మారింది. "నూరేళ్ళు ఆనందంగా ఉండమ్మా!" అన్నాడు.

పెదాలమీద మొదలయిన నవ్వు— చిరునవ్వుగా మారి ముఖానికి క్రొత్త అందాలను చేకూర్చింది.

"నాన్నా! ఈరోజు నీకు ముచ్చెంకాయ కూర వండుతాను" అంటూ బుట్టలో చూసింది.

అన్నీ ముదురు వంకాయలే.

లేత వంకాయలు మార్కెట్టునించి తెస్తాను! అంటూ సంచీ తీసుకుంది.

"నువ్వెందుకమ్మా! నేను తెస్తాను" అంటూ కుర్చీలోంచి లేవబోయేడు. నువ్వు అన్నీ ముదురువేతెస్తావు నేనైతే కూరలవాడి దుకాణాన్ని అంతా క్రిందామీద చేసి ఏరుతాను అంది రమ.

కూతురు చెప్పింది సబబుగానే ఉంది.

సరే అమ్మా! అన్నాడు కాంతయ్య.

కూతుర్ని పట్టు చీరలోచూస్తూంటే అతని కడుపునిండి పోయింది.

ఎవరంటారు తనకూతురుఅందాలబరిణె కాదని కళ్ళు మూసుకున్న ఈలోకం వొక్క నిమిషం కళ్ళు తెరుస్తే చాలు.

తన కూతురు పెళ్ళి అయిపోతుంది.

వెళ్ళిపోతూన్న తన కూతుర్ని చూస్తూ "రమా! నువ్వెంత నాకు ధయిర్యం యిస్తూన్నా నేను నీకు తోడులేకుండా ఊహించుకోలేనమ్మా. దేవుడు శిలకాకపోతే తొందరగా కరుణిస్తాడమ్మా.

...ఈజీచైరులో వాలి కళ్ళు మూసుకున్నాడు కాంతయ్య. అతన్ని కన్నులముందు రమ పెళ్ళి చూపులు జ్ఞాపకం వచ్చేయి. వొకటితో మొదలైంది. పది వర్కు జరిగింది. ఈ పది పరీక్షలలో... తనకూతురు కాదు. తను ఫెయిలు అయ్యేడు. తనకే గాని కొద్ది ఆర్థిక స్తోమత ఉంటే.

అణకువ, తెలివి, అందం, చదువూ— యివే ఆడపిల్ల ఆభరణాలు అనుకున్నాడు. అందుకే తన చదువు అమ్ముకోలేదు దానం చేసేడు.

వాటికంటే అతి ముఖ్యమైంది డబ్బు అని తనకే జ్ఞానోదయం అయిఉంటే—


# సూపర్ హిట్

## అను దిక్కుమాలిన కథ

# ?

వివరాలకు

ఎదురు చూడాల్సిందే

తన సరస్వతిని వేలం వేసేవాడు. తనకు మరింత లక్ష్మిని తెచ్చుకునే వాడు...

ఆలోచనలకు అంతంలేదు కాని అంతరాయం మాత్రం...

ఈ వాతావరణంలో ఏదో లోటు అనిపించింది. గడియారాన్నిచూసేదు.

రమ వెళ్ళి అప్పుడే రెండు గంటలు దాటింది.

ప్రక్క ఉండే మార్కెట్టుకువెళ్ళి రావడానికి అరగంట కంటే ఎక్కువ పట్టదే.

మనస్సు కీడు శంకించింది.

కుర్చీలో ఉండలేకపోయేడు.

లేచి చెప్పులు వేసుకున్నాడు.

అప్పుడు వినబడింది యింటి ముందర.

"ఇదే ఇల్లు" అన్న మాట. అటు తర్వాత కోలాహలం ఎవరో "కాంతయ్య గారూ" అనే పిలుపు.

దానితో తలుపులు కీచుమన్న శబ్దం.

ప్రక్క యింటి విశ్వేశ్వరం లోనికి వస్తూ "ఘోరం జరిగిపోయింది" అంటూ ఏడ్చేసేడు.

"ఏమైంది" అన్నారు కాంతయ్య.

ఎంత మంచి పిల్లండీ మన రమ. దానికే దేవుడు యిలా వ్రేయాలా కాంతయ్యకు అర్థంకాలేదు. ఆందోళన అధికం అవుతూంటే బయటికి రాబోయాడు.

మీరు వెళ్ళొద్దు. యిక్కడే కూర్చోండి. మీరు తట్టుకోలేరు అన్నాడు విశ్వేశ్వరం.

కాంతయ్య ముఖంలో ఆందోళన నశిస్తూంది.

మీరు పెద్దవారు మొదట కూర్చొండి. అన్నాడు విశ్వేశ్వరం.

అతన్ని ప్రక్కకు తోసేస్తూ బయటికి వచ్చేరు కాంతయ్య. అప్పుడే నలుగురు పట్టుకుని టాక్సీలోంచి చేతులమీద తెస్తున్నారు రమని.

కంచి పట్టుచీర, తలలో సింగిల్ రోజ్. ముఖం మీద మధురమైన చిరునవ్వు.

నిర్జీవంగా ఉన్నా సజీవ కళను వెదజల్లే శిల్పం.

ఆ దృశ్యాన్ని చూడగానే ఎక్కడ పడి పోతాడో అనుకుని కొందరు కాంతయ్య ప్రక్కకు వచ్చేరు పట్టుకునేందుకు. ఒకచెయ్యి ఎత్తి వాళ్ళను వారిస్తూ, మెట్లుదిగి తను వచ్చి కూతుర్ని రెండు చేతులతో తీసుకున్నాడు.

గుండెలదగ్గరగా తీసుకున్నాడు.

ఆప్యాయంగా పొదివి పట్టుకుంటూ లోనికి నడిచేడు.

విశ్వేశ్వరయ్య చాప తీసి క్రింద పరిచేడు.

నా కూతురు స్థానం చాప మీదకాదు. నా ఈ వొళ్ళో అంటూ అలానే కూర్చుండి పోయేడు.

కూతురంటే అంత ప్రీతి ప్రాణం. ఈ స్థితికి తట్టుకోలేదు అనుకున్న అందరిలో కాంతయ్య ప్రవర్తన మొదట భయపెట్టేంది. అటు తర్వాత అతను షాక్‌లో ఉన్నాడు అనుకున్నారు అందరూ.

వొళ్ళోనే పడుకోబెట్టుకుని పాలు కారే చెక్కిలును స్పృశించేడు. ఎంత అందంగా ఉంది తన రమ.

ఈ బంగారు బొమ్మకా తను పెళ్ళి చేయలేకపోయాడు.

అందరి ముందరా పెళ్ళి చూపులతో శోభలతో కూర్చొని కళావిహీనంగా లేస్తూంటే కళ్ళనించి నీళ్ళు కారలేదు. రక్తంబొట్లు వచ్చాయి.

ప్రతీవారూ, ఆడపిల్లని కొనుక్కునే వస్తువుగా పరిగణిస్తూ ధరపడలేదని వెళ్ళిపోతుంటే అమ్మా నీవు ఏ మొగవాడికీ తగవమ్మా.

ఇలా నిన్ను త్రోసి పుచ్చేవాళ్ళ సరసన నిన్ను కూర్చోబెట్టి నిన్ను కించపరచలేనమ్మా అని తలదాచుకున్నాడు.

ఇక పెళ్ళి చూపులులేవు.

అవమానాలు లేవు.

వేలం పాటలేదు.

ఈ ప్రపంచం నీకు తగదమ్మా.

నీవు చనిపోయి నాకు దుఃఖం తేలేదు. నా మనస్సుకు ఊరట కల్గించలేదు. పెళ్ళి చేయలేని నా స్థితిని జ్ఞప్తికి రాకుండా చేసేందుకా ఈ సాహసం చేసేవు.

ఈ దేశంలో పుట్టి, మనుషుల డబ్బు దాహానికి బలికాని అతీతురాలివి నీవు.

ఈ దేశంలో పెళ్ళి వొకటే కాదమ్మా! శోభించేది. చావు కూడా పెళ్ళిలాంటిదే.

దేవుడు నా మొరవిన్నాడమ్మా.

కరుణించాడమ్మా!

అతని కన్నులనించి నీళ్ళు కారిపోతున్నాయి.

అవి దుఃఖాశ్రువులా

ఆనంద భాష్పాలా.

భాష్యం ఎవరు చెబుతారు.

పెళ్ళిలా శవ సంస్కారం చేస్తున్న కాంతయ్యా!

లేకపోతే చావుకూడా పెళ్ళే అని తీర్మానించుకున్న రమా! *



## అరికట్టండి

ముద్దులకు వ్యతిరేకి అయిన ఓ ప్రొఫెసర్ లేడీస్ కాలేజీలో ముద్దులపై ఉపన్యసిస్తూ "మగాళ్ళు మీ పెదవులపై ముద్దు పెట్టుకోవడడంవల్ల ప్రతి ముద్దుకీ ముప్పై వేల భయంకర క్రిములు మీ నోటిలోకి ప్రవేశిస్తున్నాయి. దీని నెలా అరికట్టడం?" అంటూ వాపోయాడు.

"తిరిగి వారి ముద్దు వారికి ఇచ్చేస్తేసరి?" వెంటనే బదులిచ్చిందో ముద్దుగుమ్మ.

—జోకర్ (హైదరాబాద్)

త్వరలో
శ్రీరంగం
అద్భుత సృష్టి
పాపా పాపా
చావెపుడమ్మా

నువ్వు తిన్నాక మిగిత్తే నేను తిన్నా లతో?

